# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, సెప్టెంబర్ 5 2023 పేజీలు


## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**వరంగల్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనర్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని న్యాయ స్థానాల్లో ఈనెల 9న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ కు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు భూతగాదా కేసులు, చిట్ ఫండ్ కేసులు, రోడ్డు ప్రమాద కేసులు, ఎక్సైజ్ కేసులు, వివాహ, కుటుంబ తగాదాల కేసులు, ట్రాఫిక్ ఈ చాలన్ కేసులతో పాటు ఇతర రాజీపడదగు కేసులను కక్షిదారులు రాజీ మార్గంలో తమ సివిల్, క్రిమినల్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని. ముఖ్యంగా ట్రాఫిక్ కేసులకు సంబంధించిన డ్రంకన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ పాల్పడిన కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా వేగంగా పరిష్కరించుకోవచ్చని, మద్యం సేవించిన వాహనం నడిపిన కేసుల్లో సదరు వాహనదారుడు ఆధార్ కార్డు జిరాక్స్, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపి కేసుల్లో వాహనదారుడు ఆధార్ కార్డుతో పాటు, మీ సేవలో లైసెన్స్ కోరకు దరఖాస్తు చేసుకున్న రశీదు, మైనర్ డ్రైవింగ్ కేసుల్లో వున్నవారు జనన ధృవీకరణ పత్రం, పదవ తరగతి మెమోలతో కోర్టుకు రావల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

# యాదాద్రికి ధీటుగా వల్మిడి









- ఆలయ అభివృద్ధి కోసం పట్టు విడవని విక్రమార్కుడు దయన్న
- సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు
- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు
- అంగరంగ వైభవంగా సీతారామ విగ్రహ ప్రతిష్టాపన
- పోటెత్తిన భక్తజనం
- పులకించిన వల్మిడి

**జనగామ, సెప్టెంబర్ 4, మనం ప్రతినిధి :** యాదాద్రి కి దీటుగా ఆలయాల అభివృద్ధి కోసం పట్టు విడివని విక్రమార్కుడిలాగా మంత్రి దయాకర్ రావు పనిచేస్తున్నాడని రాష్ట్ర ఆర్థిక వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కొనియాడారు. సోమవారం పాలకుర్తి మండలం వల్మిడి గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములచే శ్రీ సీతారామాంజనేయ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల విగ్రహాల పునః ప్రతిష్టాపన దేవాలయ పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి త్రిదండి చిన్న జీయార్ స్వామి, రాష్ట్ర మంత్రులు టి.హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్ లు హాజరయ్యారు. వారిని అత్యంత వైభవంగా అర్చకుల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆహ్వానించారు. ముందుగా త్రిదండి చిన్న జీయార్ -మిగతా 2లో





### బిఆర్ఎస్ పార్టీతోనే

# గ్రామాల అభివృద్ధి సాధ్యం



**ఆత్మకూరు, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం గ్రామంలో రూ. 80 లక్షలతో గ్రామంలో పూర్తిచేసిన సిసి రోడ్లతో పాటు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభంచేసి మహిళ కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్న దని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. ఇతర పార్టీ నాయకులు

-మిగతా 2లో

# తెలంగాణకు కేసీఆర్ రక్షణ కవచం

- కాంగ్రెస్ పాలకులకు అభివృద్ధి చేయడం చేతకాలేదు
- మైనారిటీలను ఓట్లుగా మలుచుకున్నారు తప్ప వారి అభివృద్ధికి సహకరించలేదు.
- 55 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ నాయకులను నిలదియాలి
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్




**వరంగల్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** మైనారిటీల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలంగాణకు రక్షణ కవచం కేసీఆరే అని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నియోజకవర్గంలోని 18 వ డివిజన్ ఎస్ఆర్టి, టిఆర్టి కాలనికి చెందిన మైనారిటీ నాయకులు సుమారు 50మంది ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై గులాబీ పార్టీ వెంటనే -మిగతా 7లో

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే అరూరి





**వర్ధన్నపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి రాందాన్ తండా కి చెందిన 10 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 10 లక్షల 1 వేయ్యి రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**మొదటి పేజీ తరువాయి....**కూడా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. దశలవారీగా అభివృద్ధి పనులను పూర్తి చేసి సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటానికి కట్టుబడి ఉంటానన్నారు. అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన అందరికీ దక్కేలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో తెలంగాణ అన్ని అంశాల్లోనూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నదన్నారు. గత ప్రభుత్వాలు ప్రజలను పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని, ప్రజల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే అసత్యపు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాలను తగిన శాస్తి ప్రజల చేతుల్లో తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి**

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 2 వ డివిజన్ గుండ్ల సింగారం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్



నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు జన్ను కిరణ్, కట్కూరి చందు, గడిపి మహేష్, సుమన్, తరుణ్, శశి, జన్ను కృష్ణ, వేణు, కృష్ణ, శతారాసి ఎల్లమ్మ, గారే కళ, ఇసంపల్లి నిర్మల, జన్ను రాజు, లక్ష్మి,చందు వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదాద్రికి ధీటుగా వల్మిడి

**మొదటి పేజీ తరువాయి....**కొత్తగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వేదమంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో ఇతర విగ్రహాలను, ఆలయ గోపురం పై కలశాన్ని చిన్నజీయర్ స్వామి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రం లో పురాతన దేవాలయాల అభివృద్ధి తో పాటుగ నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు అత్యంత నిధులు మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. దేవాలయాలలో మౌలిక వసతుల కల్పన భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాటుకు ప్రభుత్వం తగిన కృషి చేస్తోందన్నారు. దేవాలయాల నిర్మాణమే కాకుండా జీర్ణదశలో వున్నా దేవాలయాలకు ధూపదీప నైవేద్యం కింద ఇప్పటికే ఏడూ వేల దేవాలయాలకు నిధులు చెల్లిస్తున్నా మన్నారు. గతంలో ధూపదీపాల కింద ఆరు వేల ఉండేదని దానిని 10 వేలకు పెంచారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలయాల నిర్మాణం చేస్తూ ప్రజల్లో భక్తిభావాన్ని పెంచుతు న్నారన్నారు.

కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన ఈ పదేండ్లలో రాష్ట్రంలో ఎటువంటి కరువు కాటకాలు రాలేదని ఆ దేవుడి ఆశీస్సులు కృప రాష్ట్రం , రాష్ట్ర ప్రజల పై ఉందన్నారు. మునుల గుట్ట పై రామానుజ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చిన్న జీయార్ స్వామి కోరగా మునుల గుట్ట పై నిర్మాణం చేపట్టి సీతారామచంద్ర స్వామి కొండ నుంచి మునులు గుట్టను కలుపుతూ వేలాడే వంతెన నిర్మాణం చేపడతామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆధ్వర్యంలో పాలకుర్తి అభివృద్ధి పథం లో దూసుకుపోతోందని పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుకుడిలా కృషి



చేస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా దేశ స్థాయిలో అనేక అవార్డ్స్ తీసుకున్న ఘనత ఆయనకే దక్కుతుందని అత్యధిక అవార్డులు తెచ్చుకున్న మంత్రిత్వశాఖ ఆయనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు అధికారులు భక్తులు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

**మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు మధ్య విగ్రహాల ప్రతిష్టాపన**

జనగామ, సెప్టెంబర్ 4, మనం ప్రతినిధి : జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి (వాల్మీకి పురం) లో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల పున: ప్రతిష్ఠాపన, దేవాలయ పున: ప్రారంభ కార్యక్రమాలు మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్ రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర, స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో సోమవారం వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య విగ్రహా ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 4 గంటలకు మంగళ వాయిద్యాలు, నిత్య సేవాకాలం, ప్రాబోధికి, ఆరగింపు ఉదయం 7 గంటలకు మహా పూర్ణాహుతి, గర్త విన్యాసం, ఉదయం 7 గం. 30 నిమిషాలకు శతభిష యుక్త మిధున లగ్నమున "శ్రీ చిన్నజీయర్ స్వామివారి కరకమలములచే యంత్ర ప్రతిష్ట, ప్రోక్షాక అన్ని మూర్తులు, ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, దిష్టికుంభ ప్రధమ ఆరాధన, శాత్తుమొర్రే. "శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శాంతి కళ్యాణం, పండిత సన్యాసం, యజపోనులకు, గ్రామస్తులకు, ప్రముఖులకు ఆశీర్వచనం ప్రతిష్టా సమాప్తి జరిగింది. మధ్యాహ్నం 1.00 గంటలకు సుమారు 30 వేల మందికి మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రి హరీష్ రావు, ఇతర మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉషా దయాకర్ రావు దంపతులు, ఎంపీలు దయాకర్, కవిత, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, రాజయ్య, రమేష్, జిల్లా కలెక్టర్ శివ లింగయ్య దంపతులు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక దంపతులు, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ, ఎసిపి, కాంట్రాక్టర్ కోదూరు నర్సింహా రెడ్డి దంపతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులుగా వచ్చిన మంత్రులతో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి, ఎర్రబెల్లి ట్రస్టు చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు, వారి కుటుంబ సభ్యులు, పాలకుర్తి శ్రీ సోమేశ్వర, లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ, కార్య నిర్వహణ అధికారిణి లక్ష్మీ ప్రసన్న, డీఆర్‌డీఓ రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రంగా చారి, వల్మిడి దేవస్థాన చైర్మన్ జై హింద్, ఆలయ పాలక మండలి సభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, సర్పంచ్ సైదులు, ఎంపీటీసీ సోమ నారాయణ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ముందుండి ఈ కార్యక్రమాలు అర్చకులతో నిర్వహింపచేశారు. అనంతరం మంత్రులు హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ లు మాట్లాడుతూ, పాలకుర్తి, బమ్మెర లతో పాటు వల్మిడి దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పారు. రెండు గుట్టల మధ్య రోప్ వే రామానుజన్ విగ్రహం వాల్మీకి విగ్రహం ఏర్పాటు పేద పాఠశాల వంటి పలు అంశాలను పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. సీఎం కేసీఆర్ హిందూత్వ వాది, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భక్తి పరుడు, అందుకే ఈ ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటకపరంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. దేవాలయాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా పూర్వ వైభవం దక్కుతున్నదని వారు వివరించారు. ప్రతిష్ఠాపన కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు. కాగా, జిల్లా పౌర సంబంధాల శాఖ అధ్వర్యంలో ఇదే ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

**రూ.160 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

వల్మిడి శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ ప్రతిష్ట తరువాత నేరుగా మంత్రులు పాలకుర్తి మండల కేంద్రానికి చేరుకొని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి నేరుగా పాల్కురికి సోమనాథుడు స్మృతి వనం, కళ్యాణ మండపం, హరిత హోటల్, గిరిజన భవన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్స వాలు చేశారు .


## సీం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** 5 లక్షల 90 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతోమంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ఒక వరంలా మారింది, ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసి ద్వారా వైద్య చేయించుకోవచ్చు తెల్ల రేషన్ కార్డు (లేదా) ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు, అందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్దిదారులకు రూ 5 లక్షల 90 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందచేయడం జరిగిందన్నారు. లబ్ధిదారుల వివరాలు : 1. చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన గడ్డం రేణుక రూ.1,50,000/- 2. చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన అజ్మీరా భద్రమ్మ రూ.1,50,000/- 3. నల్లబెల్లి మండలం గోవిందాపూర్ (భూక్య తండా) గ్రామానికి చెందిన బానోతు భగ్య రూ.2,00,000/-4. ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన ఎండి రషీద్ రూ.90,000/- ప్రత్యేక చొరవతో సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించిన సీఎం, ఎమ్మెల్యే పెద్ది కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, క్లస్టర్ భాద్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీటీసీ రజాక్ యాదవ్ పై చర్యలు తీసుకోవాలి



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం ఆవరణంలో గత కొద్ది రోజులుగా నమిలికొండ ఎంపీటీసి రజాక్ యాదవ్ పార్టీకి సంబందించిన బ్యానర్లు కడుతున్నాడని, ఛత్రపతి శివాజీ అభిమానులు మండిపడుతున్నారు. ఎన్ని సార్లు కట్టొద్దని చెప్పినా కూడా వినకుండా అలానే కడుతూ హిందూ మనోభావాలను దెబ్బతిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై కటిన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్





**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** 24 వ డివిజన్ విశ్వ బ్రాహ్మణ విధి (సిసిఎస్ పోలీస్ స్టేషన్) వీధి ప్రజలతో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోమవారం సమావేశమయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ గతపాలకులు హయాంలో ఓరుగల్లు తూర్పు అభివృద్ధికి నోచుకోలేదని ఎక్కడిక్కడ సమస్యలను అలాగే ఉంచి వారి ఎదుగుదలను వారి స్వలాబాన్ని చూసుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన నియోజకవర్గానికి 4 వేల కోట్లతో అభివృద్ధి చేశామని 24 వ డివిజన్ కి 3 కోట్ల నిధులు కేటాయించామని మట్టెవాడ పాత సిసిఎస్ పోలీస్ స్టేషన్ స్థలంలో మహిళా భవనం నిర్మిస్తామని అందులో అన్ని రకాల శుభకార్యాలు జరుపుకోవడానికి ఉపయోగపడే విదంగా నిర్మిస్తామన్నారు. కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, కేసీఆర్ మాత్రమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. నియోజకవర్గంలో 1250 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, 75 కోట్లతో బస్ స్టేషన్, కలెక్టరేట్, జిల్లా కేంద్రం ఏర్పాటుతో పాటు మరెన్నో అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. మన బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఏడు గురుకులాలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు అండగా ఉన్నామని, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే యువతి యువకులకు తన స్వంత ఖర్చుతో 110 రోజుల పాటు కోచింగ్ తో పాటు భోజన సదుపాయం ఏర్పాటు చేసి మెటీరియల్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలప్పుడు కొందరు నాయకులు మొఖాలు చూపిస్తారని, తమ స్వార్థం కోసం కల్లబొల్లి మాటలు చెప్పి మభ్య పెడతారని ప్రజల మోసపోవద్దన్నారు. కరోనా సమయంలో తన స్వంత ఖర్చుతో 25 వేల కుటుంబాలకు రేషన్ పంపిణీ చేశామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు అండగా ఉండడంతో తామేప్పుడు ముందు ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతంలో పుట్టి ఇక్కడ స్థితిగతులు తెలిసిన వ్యక్తినని ఇతర పార్టీల నుండి తిరిగే నాయకులేవరు స్థానికులు కాదని ఒకరు వర్ధన్నపేట మరొకరు గీసుగొండ నుండి వచ్చారని అక్కడి నుండి వచ్చిన వారికి మన పరిస్థితి ఎట్లా తెలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఓట్ల రాజకీయం తానెప్పుడూ చేయనని ప్రజల మేలు కోరి వారి అభివృద్ధి చెందడమే నా మొదటి ఎజెండాగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడ మమ్మల్ని విమర్శించే నాయకులను తాము పట్టించుకోమని ఎందుకంటే మా పని విధానంపై నమ్మకం ఉంది ప్రజలకు అదే వివరిస్తాం విమర్శలకు మాకు సమయం లేదన్నారు. ఇక్కడున్న బీజేపీ నాయకుడు ప్రజలకు మాయమాటలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని ఎవరు ఎంది అనేది ప్రజలకు తెలుసని ఎమ్మెల్యే అన్నారు. అజంజాహి మిల్స్ కాంగ్రెస్ పాలకులు అమ్ముకున్నారు, తోళ్ల పరిశ్రమ అంతరించి పోతుంటే చోద్యం చూశారని అట్లాంటి వాళ్ళు మనకు ఎమి ఉపాధి చూపుతారని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో సంగెం లో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసి ఇప్పటికే మూడు కంపెనీలు నెలకొల్పి మనకు 10 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నాం వచ్చే ఏడాది ఈ రోడ్లు మోరీలు అనే విషయం కంటికి కనిపించకుండా అన్ని పూర్తి చేసి కంపెనీలు నెలకొల్పే దిశగా సాగుతాం. మేము చేసిన అభివృద్ధి ని బస్సులు పెట్టి తిప్పి ప్రజలకు చూపిస్తాం వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్, డివిజన్ అధ్యక్షులు పందికొండ శివరాజ్, బిఆర్ఎస్ నాయకులు సీతారాం, ఓదెల ప్రసాద్, భాస్కర్, టెంపుల్ డైరెక్టర్ కుచన రమేష్, బిఆర్ఎస్ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, బెతి అశోక్, చాగంటి కిరణ్, చంద్రకాంత్, లోకేష్, జక్కుల శ్రీధర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎంపీడీఓకి వినతి పత్రం అందించిన తొగురు చెన్నారెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన తొగురు చెన్నారెడ్డి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ కి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ యాక్ట్ 2018 (ఐ ఐ అండ్ జె) సెక్షన్ ప్రకారం గ్రామసభ నిర్వహించి అర్హత కలిగిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇయ్యాలని చట్టం చెబుతున్న రెండు 2023-2024 సంవత్సరం కుగాను చెన్నారావుపేట మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన దళిత బంధు, గృహలక్ష్మి, ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ మైనార్టీ రుణాల ఎంపికలో బిసి లకు కుల వృత్తుల ఎంపికలో లబ్ధిదారుల ఎంపికల విషయంలో నిబంధన విరుద్ధంగా ఇష్టానుసారంగా నిర్ణయాలతో అర్హత ఉన్న వారిని ఎంపిక చేయకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోకపోతే ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

## పలు ప్రారంభోత్సవాలు పంట నష్ట చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా



**సంగెం, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ 30 లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్లు, రూ 10 లక్షలతో నిర్మించిన స్మశానవాటిక, పల్లె ప్రకృతివనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 497 మంది రైతులకు గాను 45 లక్షల 27 వేల రూపాయల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్, చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబందు కన్వీనర్లు, సభ్యులు, రైతులు, ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వరద ముంపుకు గురవుతున్న టేకులబోరు గ్రామస్తులకు ఇళ్ల స్థలాల కేటాయించాలి



**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** నిత్యం వరద ముంపుకు గురవుతున్న టేకుల బోరు గ్రామస్తులకు ప్రత్యేక ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. సోమవారం ఆ పార్టీ మండల కార్యదర్శి కుమారి శ్రీను నేతృత్వంలో తహసిల్దార్ కు రేకులపాడు గ్రామస్తులతో కలిసి సమర్పించారు. సందర్భంగా కుమ్మరి శ్రీను మాట్లాడుతూ గోదావరి వరదలు వచ్చినప్పుడల్లా టేకుల బోరు గ్రామం వరద ముంపుకు గురవుతూనే ఉందన్నారు. గతంలో పాలెం వాగు ప్రాజెక్టు కొట్టుకుపోయినప్పుడు టేబుల్ గ్రామంలోని ఇల్లు వారికి సంబంధించిన సామాగ్రి పశువులు సైతం గ్రామస్తులు నష్టపోయారని అన్నారు. మండలంలో వరదలు వస్తే మొట్టమొదటగా టేకులబోరు గ్రామాన్ని వరద నీరు చుట్టుముడుతుందని ఈ విషయంపై ఇప్పటికే ఐటీడీఏ పిఓపి సైతం విన్నవించామని తెలిపారు. టేకులబోరు గ్రామంలోని గిరిజనులకు మైదాన ప్రాంతంలో వరద ముంపు లేని ప్రాంతాలను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కట్ల నరసింహాచారి, టేకుల బోరు గ్రామస్తులు వెంకటేశ్వర్లు, స్వప్న, తాటి చిన్ని, కాక గంగ భవాని కనితి చంద్రకళ పాల్గొన్నారు.

## మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి



**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** రాష్ట్రాల్లో ఉన్న మీసేవ నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలని మీసేవ నిర్వాహకులు కోరారు. సోమవారం మండల పరిధిలోని అన్ని మీసేవ కేంద్రాల నిర్వహకులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ తహసిల్దార్ సృజన్ కుమార్ కు వినతి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరిగా పహాని ఆర్ఓఆర్, రేషన్ కార్డు, వాటర్ గుర్తింపు కార్డు ప్రింటింగ్ లను మీసేవ కేంద్రాల్లోనే వచ్చేలా సర్వీసులను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మీసేవ కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ వచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని, మీసేవ కమిషన్లను పెంచాలని, ఏఎంసీ ఫీజులను రద్దుచేసి, స్టేషనరీ పేపర్ ను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. మీసేవ కేంద్రాలకు విద్యుత్ బిల్లులతోపాటు ఇంటర్నెట్ పిల్లలను ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మీసేవ కేంద్రాల ద్వారానే గ్రామ పంచాయతీల బిల్లు చెల్లింపులు ఎన్సీడీపిఎల్ చార్జీల చెల్లింపులను జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు చిడేం రవికుమార్, చిట్యాల చక్రి, ఆలం నరసింహారావు, పోలిశెట్టి ఏడుకొండలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



**టేకుమట్ల, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణపూర్ (టి) గ్రామ చివర సరిహద్దుల్లో టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు మధ్య సేవించి వాహనం నడిపితే జరిమానా తో పాటు జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు ప్రతి వాహనదారుడు హెల్మెట్ తో పాటు అన్ని పేపర్లు కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు ఈ వాహన తనిఖీల్లో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# చేరికల్లో బిఆర్ఎస్ జోరు

### -ఎమ్మెల్యే చల్లా చేస్తున్న అభివృద్ధిలో అడుగులు



**గీసుగొండ, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే సంక్షేమ పథకాలు, చేస్తున్న పనులకు యువత ఆకర్షితులవుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కండువా కప్పి యువకులకు సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాసంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కలిసికట్టుగా పార్టీ కోసం కృషిచేసి గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. పార్టీ కోసం ప్రతి యువకుడు సైనికుడిలా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకే ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని, సీఎం కేసీఆర్ పరిపాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. తెలంగాణాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరి ఏ యాతర రాష్ట్రాలలో అమలు కావడం లేదన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. గ్రామాలల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతి పక్ష నాయకులను నిలదీయాలన్నారు. పార్టీలో చేరినవారు : ఎండి షరీఫ్ (గ్రామా మైనార్టీ అధ్యక్షులు), ఎండి ఖాజా మొహిన్ పాషా (మజీద్ కమిటీ కోశాధికారి)ఎండి యాకుబ్ పాషా, ఎండి జావీద్, ఎండి యాకుబ్ పాషా. ఈ కార్యక్రమంలో గీసుగొండ వైస్ ఎంపీపీ రడం భరత్, శ్రవణ్, అనిల్, లెనిల్, కొండం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో న్యూ శాయంపేట దళితులకు న్యాయం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి డిమాండ్




**కాజీపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** మీరు శాయంపేటలోని దళితులకు డబుల్ బెడ్ రూంలో న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో న్యూ శాయంపేట దళితులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి కోట్ల చక్రపాణి ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన చక్రపాణి మాట్లాడుతూ న్యూ శాయంపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలకు దళితుల భూములను తీసుకున్నారని అనేక ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా దళితుల భూమిని వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం శంకుస్థాపన సందర్భంలో దళితులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించి శంకుస్థాపన చేశారు. అది ముమ్మాటికి దళితుల హక్కులను హరించడమే. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి భూములు కోల్పోయిన దళితులకు బేషరతుగా ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై భూములు కోల్పోయినటువంటి శాయంపేట దళితులు టిఆర్ఎస్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్ళగా తుదితీర్పులో భూములు కోల్పోయిన వారికి ఇండ్లువ్వాలని డైరెక్షన్ ఇవ్వడం జరిగిందని, కోర్టులో సైతం నాటి జిల్లా, డివిజన్ రెవెన్యూ అధికారులు తప్పుడు వాదనలు వినిపించారని, అయినా ప్రభుత్వం దళితులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఆదేశించిందన్నారు. ఇట్టి తీర్పు కాపీలను వెనువెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాస్యం వినయ భాస్కర్ కు, నాటి కాజీపేట తహసిల్దార్, జిల్లా కలెక్టర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ సందర్భంలో పంపిణీ జరిగే సందర్భంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని నాడు స్పష్టపరిచారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ విషయంలో భూములు కోల్పోయినటువంటి శాయంపేట దళితులను పరిగణలోకి తీసుకొని పంపిణీ చేపట్టాలని చక్రపాణి డిమాండ్ చేశారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ బాధ్యత వహించాలని అయన డిమాండ్ చేశారు. లేనిచో సామాజిక, ప్రజా సంఘాలను, కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని భవిష్యత్తులో పోరాడుతామని భూములు కోల్పోయిన దళితశ్రేణులకి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తొట్టె మల్లేశం, ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్ వస్కుల మల్లేశం, గద్దల బద్రి, గడ్డం అశోక్, కొట్టే శివ, దండుదయాకర్, వాస్కుల మూర్తి, మంద బాబు, ఉమ్మడి కృష్ణమూర్తి, లక్ష్మి, విజయ, ఏలియా, సదిరం సామి, వస్కులా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

### ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు



**పర్వతగిరి, సెప్టెంబరు 4, మనం న్యూస్ :** జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పర్వతగిరి ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు కోరారు.ఈ మేరకు ఎస్సై సోమవారము ఒక ప్రకటనలో మాట్లాడుతూ పర్వతగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని నమోదైన కేసులకు సంబంధించిన వారు,వరంగల్ జిల్లా న్యాయ స్థానాములో ఈనెల 9 న జరగబోవు జాతీయ లోక్ అదాలత్ కు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు భూతగాదా కేసులు, చిట్ ఫండ్ కేసులు, రోడ్డు ప్రమాద కేసులు, ఎక్సైజ్ కేసులు, వివాహ, కుటుంబ తగాదాల కేసులు, ట్రాఫిక్ ఈ చాలన్ కేసులతో పాటు ఇతర రాజీపడదగు కేసులను కక్షిదారులు రాజీమార్గంలో తమ సివిల్, క్రిమినల్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని. ముఖ్యంగా ట్రాఫిక్ కేసులకు సంబంధించిన డ్రంకన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ పాల్పడిన కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా వేగంగా పరిష్కరించుకోవచ్చని, మద్యం సేవించిన వాహనం నడిపిన కేసుల్లో సదరు వాహనదారుడు ఆధార్ కార్డు జిరాక్స్, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపి కేసుల్లో వాహనదారుడు ఆధార్ కార్డుతో పాటు, మీ సేవలో లైసెన్స్ కోరకు దరఖాస్తు చేసుకున్న రశీదు, మైనర్ డ్రైవింగ్ కేసుల్లో వున్నవారు జనన ధృవీకరణ పత్రం, పదవ తరగతి మెమోలతో కోర్టుకు రావల్సి వుంటుందని ఎస్సై తెలిపారు.

# వికలాంగులను కడుపులో పెట్టుకుని చుసుకుంటున్న కేసీఆర్ సర్కారు





## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బ్యాటరీ ట్రై సైకిల్స్ అందించడం కోసం ఆన్‌లైన్ నమోదు కేంద్రం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అండర్ బ్రిడ్జి సమీపంలోని రాజశ్రీ గార్డెన్స్ ఏర్పాటు చేసారు. ఈ నమోదు కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల గురించి ఎంత ఆలోచించి మిమ్మల్ని కాపడుకుంటుంది అనేది మీ కళ్ళముందే ఉంది, ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యంగులకు ఎవరికి ఏమి అవసరం ఉన్నాయో నమోదు చేసుకోమని చెప్పింది, గతపాలకులు దివ్యంగులను 500 ఇచ్చి చేతులు దులుపుకునే వారు నేడు కేసీఆర్ సర్కారు 3000 నుండి 4 వేల పెంచి అండగా నిలుస్తుంది, పింఛన్ పెంచిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు, దివ్యంగులకు కాపాడుకోవాలని బ్యాటరీ సైకిల్, మోటార్ సైకిల్ అందిస్తున్నది. ఎవరు పట్టించుకన్నా పట్టించుకోకపోయినా తెలంగాణ సర్కారు కేసీఆర్ దివ్యంగుల పట్ల అమితమైన ప్రేమ చూపుతున్నారు, కేసీఆర్ కు బాసటగా దివ్యాంగులు పూనుకోవాలి తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ ని నిర్దేశించే ప్రభుత్వం అని దివ్యాంగులు అందరికి చెప్పాలి నియొజకవర్గంలో 4100 మంది దివ్యాంగులు ఉన్నారు అందరూ చుట్టూ వున్న వాళ్లను ప్రభావం చేసి కేసీఆర్ కి అండగా నిలవాలి, మీరు శక్తివంతులు మిమ్మల్ని కాపాడుతున్న సర్కారుకు మీరు వెంట ఉండి గెలిపించాలి, నా దృష్టికి ఏ విషయం వచ్చిన పరిష్కారం చేస్తా, వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించింది నియోజకవర్గంలో 2 వేల ఇండ్లు నిర్మించాం అందులో వికలాంగుల వాటాలో 100, ఇండ్లు, గృహలక్ష్మీ లో 150 అందిస్తాం, కేసీఆర్ ప్రకటించిన 4016 రూపాయలు అందిస్తున్నారు మంచిగా మీతో సమావేశం చేసి మంచి భోజనం పెట్టి మీ మంచి చెడు మాట్లాడుకుందాం ప్రజల్లో కేసీఆర్ గురించి మొదటి గొంతు వికలాంగులది అయ్యి ఉండాలి మీ పోరాటంలో మేము భాగమై ఉంటాం, వికలాంగులు ఎం కావాలి అనేది ఒక సర్వే చేసి ఎం కావాలో అన్నీ అందిస్తాం, 4100 గొంతులు రాష్ట్రంలో నాలుగు లక్షల మందిని ప్రభావితం చెయ్యాలి, కేసీఆర్ కి అండగా నిలిచి తనని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ శారద, సిడిపిఓ, స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ తోపాటు వివిధ డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, వికలాంగుల సంఘ నాయకులు, అధికారులు హాజరయ్యారు







# అభివృద్ధి చేస్తున్నాం నిండు మనసుతో ఆశీర్వదించండి





## -ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ కరీమాబాద్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ 40 వ డివిజన్ ఉర్సు కరీమాబాద్ కరికవాడలో కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో 40 లక్షల పట్టణ ప్రగతి నిధులతో సిసి రోడ్లు డ్రైనేజి నిర్మాణానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 డివిజన్ అభివృద్ధికి మొన్ననే మూడు కోట్ల పైచిలుకు నిధులతో శంకుస్థాపనలు చేసుకున్నా మని నేడు మరో 40 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు అదనంగా మరో ఐదు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. గత పాలకుల హయాంలో గేటు ఇవతలి ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన మంత్రి కేటీఆర్ మార్గ నిర్దేశంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. తలాపున ఉన్న ఉర్సు బండ్ అభివృద్ధి చేస్తున్నామని ధోబి ఘాట్ ఏర్పాటు కూడా జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రాంతాన్ని గొప్పగా అభివృద్ధి చేసి కంపెనీలు ఏర్పాటు చేసి మనకు ఉపాది ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు చుట్టూ అభివృద్ధి జరిగితే మన ఆస్తి విలువ పెరిగి ప్రజలను సంపన్నులను చేసిన వాళ్ళం అవుతాం నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రం గా మార్చాము, కలెక్టరేట్, నూతన బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎలా ఎంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి చేస్తున్న తనని నిండు మన సుతో ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఉర్సు సమీమపంలో దోబీఘాట్ కు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, బిఆర్ఎస్ నాయకులు మరుపల్ల గౌతమ్, వంగరి సురేష్ ముఖ్య నాయకులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లోకి భారీగా వలసలు



**నెక్కొండ, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని ఎంతోమంది ఆకర్షితులైన ఎంతోమంది గులాబీ గూటికి చేరడం జరుగుతుంది. కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు. ఈ నమ్మకంతోనే నేడు నెక్కొండ మండలం అప్పలావుపేట గ్రామం నుండి కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన 40 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసి, క్లస్టర్ భాద్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

## -గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని ఎంతోమంది ఆకర్షితులైన ఎంతోమంది గులాబీ గూటికి చేరడం జరుగుతుంది. కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు. ఈ నమ్మకంతోనే ఖానాపూర్ మండలం పాకాల అశోక్ నగర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన పర్శాల సురేష్, నీరడు ఉప్పలయ్య, పర్శాల నరేష్, సునారి సురేష్, గోగు సతీష్, బొంతల వెంకటయ్య, బండారి రవి, బసనబోన బయ్యాలు, మొగిలి ప్రసాద్, మేకల ఉపేందర్, ఆమడగాని సాంబయ్య, ఐలేయ్య లతో పాటు పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్, ఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచ్, క్లస్టర్ భాద్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూటిఐటిసి సమావేశంలో పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు



**హనుమకొండ, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటిఐటిసి) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన సమావేశం లో సామాజికవేత్త ఈవి శ్రీనివాస రావు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిఐటిఏ) సహకారం తో నేను (ఈవి శ్రీనివాస రావు) కంటిచూపులేని ఒక విద్యార్థికి హ్యాండ్ స్టిక్ (రవికిరణ్ ఇన్నోవాటర్) ద్వారా పరికరాన్ని విరాళంగా ఇచ్చాను. ఈ పరికరం వస్తువులను గుర్తించినప్పుడు ప్రకంపనలను అందించడం ద్వారా అడ్డంకులను నావిగేట్ చేయడానికి సహాయపడుతుంది. అదేవిదంగా డబ్ల్యూటిఐటిసి మీటింగ్ లో పాల్గొనడం గౌరవంగా బావిస్తున్నాని తెలిపారు. ఈ సందర్భంగా మన జిల్లాలో కూడా ఇవ్వడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి ప్రకాశ్, టిఐటిఏ ప్రెసిడెంట్ సందీప్ మక్తాల పాల్గొన్నారు.

# కార్యకర్తలు అధైర్యపడవద్దు

**-కంటికి రెప్పలా కాపాడుకుంటా..**
**-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య**



**ధర్మసాగర్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** నియోజకవర్గంలోని కార్యకర్తలు అధైర్య పడవద్దని, మీ అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. సోమవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏదో జరుగుతుందని, జరగబోతుందని కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. ఇల్లు అలకగానే పండగ కాదని ,కార్యకర్తలు అభద్రతకు లోను కాకుండా ,అప్రమత్తంతో సమన్వయంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సీట్ల కేటాయింపు విషయంలో అనేక మార్పులు జరగబోతాయని అన్నట్లుగా వస్తున్న వార్త కథనాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో సాగునీటి ప్రాజెక్టుల తో పాటు, గ్రామ గ్రామాన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రానికి డబల్ రోడ్డు నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. 9 సంవత్సరాల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు బీమా, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు ,కళ్యాణ లక్ష్మి, ఉచిత కరెంటు ఇలాంటి ఎన్నో పథకాలు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు అందించామన్నారు. ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం ప్రజల మధ్యలో ఉన్న ఏకైక వ్యక్తిని నేనొక్కడినేనని ఆయన అన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మునిగాల రాజు, ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు శోభ సోమయ్య, నాయకులు రాజుగారు రఘు , కొలిపాక రమేష్, ఎండి లాల్ మహమ్మద్, బొడ్డు ప్రతాప్ ,మంద ఆరోగ్యం, జోజి, బొడ్డు ప్రేమ్ రాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణితో
# మత్స్యకారుల జీవితాలలో వెలుగులు



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి చెరువులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి 4 లక్షల 24 వేల 400 రూపాయల విలువగల 2 లక్షల 58 వేల ఉచిత చేప పిల్లలను వదిలారు. అనంతరం ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి సంబందించిన 10 లక్షల ప్రొసీడింగ్ కాపీని గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో మత్స్య కార్మికుల కష్టాలు తీరాయని వారు ఆర్థికంగా ఎదిగాలని, డబ్బులు పెట్టి చేపపిల్లలను పెంచే స్తోమత లేని వారికి వంద శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికుల కోసం సొసైటీ ఏర్పాటు చేసి హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ మహొత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ దేశాయిపేటకి చెందిన బసనబోయిన సమ్మయ్య యాదవ్, అనిల్ యాదవ్ సోదరుల నూతన గృహప్రవేశ మహొత్సవాలకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రాంకి యాదవ్, నాగరాజు, రాజు పటేల్, కొమురయ్య, కమలాకర్ తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** దేశాయిపేటకు చెందిన కొండ పద్మ మల్లయ్య కుమార్తె అంజలి వివాహ వేడుక శనివారం జరగగా సోమవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రాంకి యాదవ్, నాగరాజు, రాజు పటేల్, కొమురయ్య, కమలాకర్ తదితరులు ఉన్నారు

## ఎలివేట్ నూతన కారు మోడల్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నరేందర్




**వరంగల్ మట్టెవాడ, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ ఎంజిఎం సర్కిల్ ఆటోనగర్ క్రాస్ రోడ్డు వద్దనున్న హొండా కార్ షో రూమ్ లో ఎలివేట్ అనే నూతన కారు మోడల్ ను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు షరీఫుద్దీన్ తదితరులు ఉన్నారు



## డబ్ల్యూటిఐటిసి సమావేశంలో పాల్గొన్న ఈవి శ్రీనివాస్ రావు



**హనుమకొండ, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటిఐటిసి) ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన సమావేశం లో సామాజికవేత్త ఈవి శ్రీనివాస రావు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టిఐటిఏ) సహకారం తో నేను (ఈవి శ్రీనివాస రావు) కంటిచూపులేని ఒక విద్యార్థికి హ్యాండ్ స్టిక్ (రవికిరణ్ ఇన్నోవాటర్) ద్వారా పరికరాన్ని విరాళంగా ఇచ్చాను. ఈ పరికరం వస్తువులను గుర్తించినప్పుడు ప్రకంపనలను అందించడం ద్వారా అడ్డంకులను నావిగేట్ చేయడానికి సహాయపడుతుంది. అదేవిదంగా డబ్ల్యూటిఐటిసి మీటింగ్ లో పాల్గొనడం గౌరవంగా బావిస్తున్నాని తెలిపారు. ఈ సందర్భంగా మన జిల్లాలో కూడా ఇవ్వడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి ప్రకాశ్, టిఐటిఏ ప్రెసిడెంట్ సందీప్ మక్తాల పాల్గొన్నారు.

## నూతన గృహ శంకుస్థాపన భూమిపూజ మహొత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** వరంగల్ దేశాయిపేటకు చెందిన బాషబోయిన రవి రాజక్క నూతన గృహ శంకుస్థాపన భూమిపూజ మహొత్సవానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొ రేటర్ కావటి కవిత రాజు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రాంకి యాదవ్, నాగరాజు, రాజు పటేల్ పాల్గొన్నారు.

# తెలంగాణకు కేసీఆర్ రక్షణ కవచం




**మొదటి పేజీ తరువాయి....** నడుస్తామని 'ఓ' సిటీ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ వారందరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 77 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో 55 ఏండ్లు కాంగ్రెస్ వాళ్ళు పరిపాలించారని కానీ ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టు ఏ మాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. ఓట్లకోసం రాజకీయాలు చేశారు తప్ప ప్రజలు అభివృద్ధికి సహకరించలేదు అట్లాంటి వాళ్ళు నేడు ఏ మొఖం పెట్టుకొని ప్రజల ముందుకు వస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు

ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఉద్యమం చేసి తెలంగాణ సాదించుకున్నాం సాదించిన తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా సాగుతూ కేవలం 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో అద్భుతాలు సృష్టించాము ఎమ్మెల్యేగా అవకాశం వచ్చినా 5 ఏండ్లలో 2 సంవత్సరాలు కరోనాలో పోయిందని ఒక సంవత్సరం పాటు ఎన్నికల రీత్యా వెళ్ళాల్సివచ్చిందని కేవలం మిగిలిన రెండు సంవత్సరాలలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసమన్నారు. జిల్లా కేంద్రం 24 అంతస్తుల హాస్పిటల్, కలెక్టరేట్, బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వాడవడన సిసి రోడ్లు, 7 గురుకుల పాటశాలలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. మైనారిటీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మైనారిటీ రుణం, షాదీ ముబారక్, షాధిఖాణాలు మరెన్నో అభివృద్ధి పనులు ఈ నియోజకవర్గంలో మైనార్టీల కోసం జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు

దేశాయిపేట లో 10 కోట్లతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, నాలుగు కోట్ల 70 లక్షలతో షాధికాన, ప్రస్తుతం 8.5 కోట్లతో ఈద్గాలు, మసీదు పనులు జరుగబోతున్నాయి, తెలంగాణ రాకముందు ఈ నియోజకవర్గ పరిస్థితి ఎట్లా ఉందో మీ అందరికీ తెలుసు

ఖిలా వరంగల్లో, గిర్మాజీపేట అషుఖాన తానే కట్టించానని కిలా వరంగల్ లో మరో ఆషుఖానకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కోటిన్నరతో పోర్టు రోడ్డు ఈద్గా, 83 లక్షలతో ఉర్సు దర్గాను అభివృద్ధి చేయబోతున్నాం మొన్ననే కేటీఆర్ చేతుల మీదుగా అభివృద్ధి పనులు కూడా ప్రారంభించడం జరిగింది, కోటి 19 లక్షలతో మట్టెవాడ ఈద్గా అభివృద్ధి చేస్తున్నాం, 30 లక్షల రూపాయలతో చింతల్లోని ఈద్గాను అభివృద్ధి చేస్తున్నాం, ఎల్బీనగర్ లోని ఈద్గాను సైతం తాను మేయర్ గా ఉన్నప్పుడు కట్టించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. వేగంగా మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని మండి బజార్ జెండా గద్దెకు 12 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందని మైనార్టీ బిడ్డలు గొప్పగా చదువుకోవాలని నియోజకవర్గంలో మూడు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

విద్యా వైద్యం బాగుండాలనే దృఢ సంకల్పంతో నియోజకవర్గ మొత్తంలో ఏడు గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దేశాయిపేటలో తోళ్ల పరిశ్రమలు, అజంజాహి మిల్స్ అమ్ముకున్నారని ప్రజలకు ఉపాధి లేకుండా చేశారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో సంగెం మండలంలో మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారు మనకు 10 వేల మందికి ఉపాధి దొరుకుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి




కేసీఆర్ మైనారిటీలకు విద్య వైద్యం ఆర్థిక అభివృద్ధి చెందాలని తోడ్పాటును అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రంజాన్, బక్రీద్ ఇలా అన్ని పండుగను గొప్పగా నిర్వహిస్తున్నామని నాయకులమని ఇప్పుడు ప్రేమలు ఒలకపోస్తూన్నట్టు నటిస్తూ ఓట్ల రాజకీయం మైనారిటీలతో చేస్తున్నారని అట్లాంటి వాళ్ళు ఇంనేడ్లు అధికారంలో ఉండి ఎం చేసారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో ఇప్పుడూ తిరిగే నాయకులు ఒక్కరు ప్రజలకు అందుబాటులో లేరని కేవలం బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేగా తాను అందుబాటులో ఉండి 25 వేల మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అన్ని విధాలా ప్రజలకు అండగా ఉన్నాం అభివృద్ధి చేస్తున్నాం అతి త్వరలో బస్సులు పెట్టి మేము చేసిన అభివృద్ధిని చూపిస్తాం. ముఖ్యమంత్రి కేసీఆర్ కి హ్యాట్రిక్ సాధించే విదంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కి గిఫ్ట్ గా అందిద్దామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, మైనారిటీ అధ్యక్షులు రియాజ్, డివిజన్ ఉపాధ్యక్షులు యాకుబ్, తాళ్ళ ఉమాదేవి, బిఆర్ఎస్ నాయకులు చిప్ప

## పేద, మధ్య తరగతి వారి
# సొంత ఇంటి కల సాకారం అయ్యేలా కృషి

**హనుమకొండ, సెప్టెంబర్ 4, మనం న్యూస్ :** అతి త్వరలో అందుబాటు ధరలో ఇండ్లు నిర్మించి అందించేలా చర్యలు చేపడుతాం – కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పేదవాడి సొంతింటి కల సహకారం అయ్యేలా, మధ్య తరగతికి వాడికి గృహ యోగం కలిగేలా తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తోంది. దానికి అడుగులు ఓరుగల్లో పడుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం పేదవారికోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పేద, మధ్య తరగతి, సంఘటిత అసంఘటితరంగాల్లో ప్రైవేటు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి గృహ వసతి కల్పించేందుకు తక్కువ ధరలు ఇల్లు అందించేలా అడుగులు పడనున్నాయి. చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రత్యేక చొరవ తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి వరంగల్ జిల్లా నియోజకవర్గల్లో పశ్చిమ నియోజకవర్గంలో అత్యధికంగా ప్రైవేటు ఉద్యోగులు పేద మధ్యతరగతి వర్గాలు అధికంగా నివసిస్తున్నారు. ఇప్పటికే ప్లాట్లు, అపార్ట్మెంట్ లు ఇంటి ధరలు



ఆకాశాన్నంటి కొనలేని స్థితికి చేరిన నేపథ్యంలో చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సామాన్యుడికి తక్కువ ధరలు గృహ యోగం లభించేలా ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పేదలకు అందుబాటు ధరల్లో వచ్చేలా అపార్ట్మెంట్ కట్టించి అందించే చేపడుతున్నారు. ఇప్పటికే ఆ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ చీఫ్ విప్, కుడా చైర్మన్ సోమవారం రోజున మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ తో సెక్రటరియేట్ లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ పేదలకు, మధ్య తరగతికి అందుబాటు ధరల్లో అపార్ట్మెంట్ ఇళ్లు ప్రభుత్వం కట్టించి ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అరవింద్ కుమార్ కుడా ఆధ్వర్యంలో అపార్ట్మెంట్లు నిర్మించేలా చూస్తామన్న తెలిపారు. తక్కువ ధరకే ఇంటి ఫ్లాట్ అందించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని స్పష్టత, పేద, మధ్య తరగతి వాడి సొంత ఇంటి కల సాకారం అయ్యేలా చూస్తామని అన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా గృహ వసతి అందిస్తామన్న చీఫ్ విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్. అతి త్వరలో అందుబాటు ధరలో ఇండ్లు నిర్మించి అందించేలా చర్యలు చేపడుతాం – కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



**రాయికల్ ,సెప్టెంబర్ 04 మనం న్యూస్:** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని ఐకెపి గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో గడి ఆవరణంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 సంవ త్సరాలు నిండిన వారికి ఓటర్ నమోదు కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధంతో సమాన మని దీనివల్ల ప్రజాస్వామ్యబద్ధంగా ఓట్లు వేసి నాయకులను ఎన్నుకోవడం జరుగుతుం దన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పకుండా ఓటర్ నమోదు కేంద్రానికి స్వచ్ఛందంగా వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. బూత్ లెవెల్ అధికారులకు సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి, నాయకులు సామల్ల వేణు, కొమ్ము ల ఆదిరెడ్డి, ఐకెపి వివోఏ లు భోగ లావణ్య, రాజశ్రీ,భోగ అనూష, వసుంధర,వెలుగు సాయి, సాయిరాం, నిరీక్షణ గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు చంద రాధ, తాలూక లావణ్య, గుండ జ్యోతి, రౌట్ల రజిత,మరియు బి.యల్.ఒలు సుజాత, అనురాధ, పార్వతమ్మ, బుజ్జమ్మ, స్వశక్తి సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.